# అలోహాలు

1. **ప్రకృతిలో దొరికే అతి తేలికైన మూలకం?**

ఎ) హీలియం బి) హైడ్రోజన్

సి) ఆక్సిజన్ డి) నైట్రోజన్

2. **మండేధర్మం ఉన్న (జ్వలనశీల) వాయువు?**

ఎ) హీలియం బి) హైడ్రోజన్

సి) ఆక్సిజన్ డి) నైట్రోజన్

3. **మండటానికి సహాయపడే వాయువు ?**

ఎ) హీలియం బి) హైడ్రోజన్

సి) ఆక్సిజన్ డి) నైట్రోజన్

4. **మంటలనార్పే వాయువు?**

ఎ) ఆక్సిజన్ బి) నైట్రోజన్

సి) కార్బన్‌డైఆక్సైడ్ డి) ఏదీకాదు

5. **నీరు హైడ్రోజన్ యొక్క?**

ఎ) ఆక్సైడ్ బి) సల్ఫైడ్

సి) క్లోరైడ్ డి) ఏదీకాదు

6. **భారజలం అనేది?**

ఎ) ఉప్పు కల్సిన నీరు

బి) భార హైడ్రోజన్ (డ్యుటీరియం ఆక్సైడ్)

సి) కఠిన జలం డి) ఏదీకాదు

7. **సాధారణ ఆమ్లాల్లో తప్పనిసరిగా ఉండే మూలకం ?**

ఎ) హైడ్రోజన్ బి) ఆక్సిజన్

సి) నైట్రోజన్ డి) క్లోరిన్

8. **ఏ వాయువు లోపించడం వల్ల కలుషిత నీటిలో చేపలు జీవించలేవు?**

ఎ) ఆక్సిజన్ బి) హైడ్రోజన్

సి) కార్బన్‌డైఆక్సైడ్ డి) హీలియం

9. **కఠినజలం అంటే?**

ఎ) తాకితే గట్టిగా ఉండే నీరు

బి) సబ్బుతో నురుగనివ్వని నీరు

SAKSHI

సి) మంచు రూపంలో ఉన్న నీరు

డి) ఏదీకాదు

**10. నీరు మంచుగడ్డగా మారినపుడు?**

ఎ) సంకోచిస్తుంది బి) వ్యాకోచిస్తుంది

సి) ఘనపరిమాణంలో మార్పు ఉండదు

డి) చెప్పలేం

**11. నీటిపై మంచుముక్కను వేస్తే?**

ఎ) తేలుతుందిబి) మునుగుతుంది

సి) చిటపటమని ఎగిరిపడ్తుంది

డి) చెప్పలేం

**12. విశ్వద్రావణి అని దేన్నంటారు?**

ఎ) సారాయిబి) బ్రాందీ సి) బీరు డి) నీరు

**13. రాకెట్‌కు ఇంధనంగా పనికొచ్చేది?**

ఎ) మిథేన్ బి) ఎల్‌పిజీ

సి) ద్రవ హైడ్రోజన్ డి) పెట్రోల్

**14. నీటిని సూక్ష్మజీవి రహితంగా చేయడానికి విరంజన చూర్ణం కలుపుతారు. దీని ద్వారా విడుదలయ్యే వాయువు?**

ఎ) క్లోరిన్బి) ఓజోన్

సి) ఆక్సిజన్ డి) నైట్రోజన్

**15. నీటిని క్రిమిరహితంగా చేసే ప్రక్రియలు?**

ఎ) క్లోరిన్ వాయువు కలపడం

బి) ఓజోన్ వాయువు పంపించడం

సి) అతినీలలోహిత కిరణాలు పంపించడం

డి) పైవన్నీ

**16. ఏ మంటలను నీరు ఆర్పలేదు?**

ఎ) వస్త్రాలు కాలినప్పుడు బి) చమురు

సి) ప్లాస్టిక్డి) పిడుగుపాటుతో వచ్చే

**17. చమురు మంటలను నీటితో ఆర్పలేకపోవ డానికి కారణం?**

ఎ) చమురు నీటిపై తేలుతుంది

బి) నీరు చమురుపై తేలుతుంది

సి) నీరు చమురులో కల్సిపోయి పెద్దగా మండుతుంది

డి) నీరు ఖరీదైంది

**18. మట్టిపాత్రలో నీరు చల్లగా ఎందుకుంటుంది?**

ఎ) మట్టి పాత్రకు ఉండే సూక్ష్మరంధ్రాల ద్వారా నీరు ఆవిరి కావడం

బి)మట్టిపాత్రలు నీటిలోని వేడిని పీల్చివేస్తాయి

సి) మట్టిలో మెంథాల్ ఉండటం వల్ల

డి) కుండ అడుగుభాగంలో ఐస్ ఉండటం

**19. టింక్చర్ అయోడిన్ అనేది?**

ఎ) అయోడిన్ జల ద్రావణం

బి) ఆల్కహాల్‌లో కరిగించిన అయోడిన్

సి) పొటాషియం అయోడైడ్‌లో కరిగించిన అయోడిన్ జలద్రావణం

డి) పొటాషియం అయోడైడ్ జలద్రావణం

**20. ఆహారం నిల్వ ఉంచడానికి ఉపయోగించే పదార్థం?**

ఎ) సోడియం సల్ఫేట్ బి) శాఖరిన్

సి) సుక్రలోజ్

డి) సోడియం మెటా బై సల్ఫైడ్

**21. సముద్రపు మొక్కల నుంచి సంగ్రహించే హాలోజన్?**

ఎ) ఫ్లోరిన్ బి) బ్రోమిన్

సి) అయోడిన్ డి) క్లోరిన్

**22. పంటి ఎనామిల్‌లోని రసాయన పదార్థం?**

ఎ) కాల్షియం ఫ్లోరైడ్ బి) హైడ్రాక్సీ అపటైట్

సి) ఫ్లోరపటైట్

డి) కాల్షియం కార్బొనేట్

**23. నీటిలో ఫ్లోరైడ్ గాఢత 1 PPM కంటే తక్కువగా $0^0C$ ఉన్నప్పుడు పంటి ఎనామి ల్‌ను మరింత గట్టి పదార్థంగా మార్చేది?**

ఎ) కాల్షియం ఫ్లోరైడ్ బి) హైడ్రాక్సీ అపటైట్

సి) ఫ్లోరపటైట్ డి) కాల్షియం కార్బొనేట్

**24. టూత్‌పేస్ట్‌లో ఫ్లోరైడ్‌ను ఏ రూపంలో చేరుస్తారు?**

ఎ) సోడియం ఫ్లోరైడ్ బి) కాల్షియం ఫ్లోరైడ్

సి) హైడ్రోఫ్లోరికామ్లం డి) బోరాన్‌ట్రైఫ్లోరైడ్

**25. మత్తుపదార్థంగా ఉపయోగించే ఫ్లోరిన్ సమ్మేళనం?**

ఎ) ఫ్లోథేన్ బి) ప్రియాన్

సి) టెఫ్లాన్ డి) ఏదీకాదు

26. శీతలీకారిణిగా వాడే, ఓజోన్‌పొరకు హాని కలిగించే క్లోరోఫ్లోరో కార్బన్లను ఏమంటారు?

ఎ) ఫ్రియాన్‌లు బి) టెఫ్లాన్

సి) ఫ్లోబోరికామ్లం డి) క్రయొలైట్స్

27. నాన్‌స్టిక్ వంట సామగ్రిలో ఉపయోగించే పాలీ టెట్రాఫ్లోరో ఇథిలీన్‌కు మరోపేరు?

ఎ) ఫ్రియాన్ బి) టెఫ్లాన్

సి) పాలిథీన్ డి) పి.వి.సి

28. గది ఉష్ణోగ్రత వద్ద ద్రవరూపంలోని హాలోజన్?

ఎ) ఫ్లోరిన్ బి) క్లోరిన్

సి) బ్రోమిన్ డి) అయోడీన్

29. కిందివాటిలో ఉత్పతనం చెందేది?

ఎ) ఫ్లోరిన్ బి) క్లోరిన్

సి) బ్రోమిన్ డి) అయోడీన్

30. వానపాములను చంపడానికి వాడే రసాయన పదార్థం?

ఎ) మిథైల్ క్లోరైడ్ బి) మిథైల్‌బ్రోమైడ్

సి) మిథైల్ అయోడైడ్ డి) మిథైల్‌ఫ్లోరైడ్

31. మూర్ఛవ్యాధి చికిత్సలో వాడే రసాయనం ఏది?

ఎ) పొటాషియం క్లోరైడ్

బి) పొటాషియం బ్రోమైడ్

సి) సోడియం క్లోరైడ్ డి) సోడియం ఫాస్ఫేట్

32. మత్తుపదార్థంగా దేన్ని వాడతారు?

ఎ) కార్బన్ టెట్రాక్లోరైడ్ బి) క్లోరోఫాం

సి) బెంజీన్ డి) ట్రైక్లోరో ఎథిలీన్

33. డ్రైక్లీనింగ్ రసాయనాలుగా ఉపయోగపడేవి ?

ఎ) కార్బన్ టెట్రాక్లోరైడ్ బి) బెంజిన్

సి) ట్రైక్లోరో ఎథిలీన్ డి)పైవన్నీ

34. మంచుగడ్డపై ఉప్పు చల్లితే?

ఎ) వెచ్చనవుతుంది బి) చల్లనవుతుంది

సి) ఉష్ణోగ్రతలో మార్పురాదు

డి) వాయు రూపంలోకి మారుతుంది

35. ఆకుపచ్చని వాయువు?

ఎ) ఫ్లోరిన్ బి) క్లోరిన్

సి) బ్రోమిన్ డి) అయోడిన్

36. బూజుపట్టకుండా ఉపయోగించే రసాయనం?

ఎ) గంధకం బి) భాస్వరం

సి) అయోడిన్ డి) సోడియం

37. అగ్నిపర్వతాల ద్వారా లభ్యమయ్యే అతి ముఖ్యమైన అలోహం?

ఎ) అయోడిన్ బి) భాస్వరం

సి) గంధకం డి) సోడియం

38. కిందివాటిలో ఉత్పతనం చెందే లవణం?

ఎ) సోడియం క్లోరైడ్

బి) సోడియం సల్ఫేట్

సి) అమ్మోనియం క్లోరైడ్

డి) అమ్మోనియం సల్ఫేట్

39. స్పృహ తెప్పించేందుకు వాడే అమ్మోనియం లవణం?

ఎ) అమ్మోనియం క్లోరైడ్

బి) అమ్మోనియం బ్రోమైడ్

సి) అమ్మోనియం సల్ఫేట్

డి) అమ్మోనియం కార్బొనేట్

40. స్మెల్లింగ్ సాల్ట్ అని దేనికి పేరు?

ఎ) అమ్మోనియం క్లోరైడ్

బి) అమ్మోనియం బ్రోమైడ్

సి) అమ్మోనియం సల్ఫేట్

డి) అమ్మోనియం కార్బొనేట్

## సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1 బి | 2 బి | 3 సి | 4 సి | 5 ఎ |
| 6 బి | 7 ఎ | 8 ఎ | 9 బి | 10 బి |
| 11 ఎ | 12 డి | 13 సి | 14 ఎ | 15 డి |
| 16 బి | 17 ఎ | 18 ఎ | 19 బి | 20 డి |
| 21 సి | 22 బి | 23 సి | 24 ఎ | 25 ఎ |
| 26 ఎ | 27 బి | 28 సి | 29 డి | 30 బి |
| 31 బి | 32 బి | 33 డి | 34 బి | 35 బి |
| 36 ఎ | 37 సి | 38 సి | 39 ఎ | 40 ఎ |